క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నున్న(విజయవాడరూరల్): నున్న విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నున్న, కండ్రిక, పాతపాడు, పి.నైనవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గన్నవరంరూరల్: మండలంలోని సూరంపల్లి, రామచంద్రాపురం, మాదలవారిగూడెం, చను పల్లివారిగూడెం గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 10గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు నున్న విద్యుత్ శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు. లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలుపుతున్నామని, వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

నున్న గ్రామంలో పారిశుద్ధ్య పనులు

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి. ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన సైడు కాల్వలో సిల్ట్ తొలగించడానికి వెక్టర్ మిషన్ ఉపయోగిస్తు న్నారు. బోడపాడు నుంచి పంటకాల్వ వరకు, అక్కడ నుంచి మ్యాంగో మార్కెట్ వరకు సైడు కాల్వల్లో వ్యర్థాలు అధికంగా ఉండటంతో ఏ మాత్రం వర్షం వచ్చినా వర్షం నీరు కాల్వ నుంచి రోడ్డు పైకి వస్తోంది. పవర్‌గ్రిడ్ వద్ద టర్నింగ్‌లో వర్షం కురిసిన ప్రతిసారీ రోడ్డు పైకి నీరు వచ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతు న్నాయి. ఈ సమస్య పరిష్కారానికి రోడ్డును ఆను కొని సైడు కాల్వను నిర్మించాల్సి ఉందని, ఈ విషయాన్ని అనేక దఫాలు ఆర్అండ్‌బీ శాఖకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపినట్టు కార్యదర్శి జీటీవీ రమణ తెలిపారు. ప్రధాన గ్రామంలో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని ఆర్అండ్‌బీ సైడు కాల్వను నిర్మించాల్సిన అవసరం ఉం దన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కాల్వపై ఆక్రమణలను తొలగిస్తామన్నారు. రోడ్డును ఆనుకొని ఖాళీ స్థలాలున్న వారు పెద్ద పెద్ద తూములు వేసే ముందు గ్రామ పంచా యతీలో సంప్రదించాలని చెప్పారు.

తెలుగు భాష విశిష్టతను తెలుసుకోవాలి

గుణదల(విజయవాడతూర్పు): ప్రతి ఒక్కరూ తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకోవాలని ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ అన్నారు. కళాశాల ఆవరణలో రాజరాజ నరేం ద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది మహోత్సవ కార్య క్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలు గుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. భారత దేశాన్ని పరిపాలించిన శ్రీకృష్ణ దేవరాయలు సైతం దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ కీర్తించారని గుర్తు చేశారు. పాశ్చాత్య పోకడల కారణంగా తెలుగు భాష పై ఆదరణ తగ్గుతోందన్నారు. తెలుగు భాష విశిష్టతను తెలుసుకుని దశ దిశలా వ్యాపింప చేయాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి కోలా శేఖర్, అధ్యాపకులు శ్రీకుమార్, సహాయభాస్కరన్ పాల్గొన్నారు.

ఆవిష్కరణల వైపు దృష్టి పెట్టాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులకు సంబంధించిన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని చంద్రయాన్‌కు విడిభాగాలను అందించిన నాగసాయి ప్రెసెషి యన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బి. నాగభూషణరెడ్డి అన్నారు. ఇస్రో పంపే ఉపగ్రహా లకు బ్యాటరీ విభాగానికి అవసరమైన విడిభాగా లను అందిస్తున్న హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి నాగభూషణరెడ్డితో పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తమ విద్యార్థులతో రెండు రోజులుగా వివిధ విభాగా లతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణరెడ్డి మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక పరిజ్ఞానం అపూర్వమ న్నారు. ప్రపంచ దేశాలలో గర్వించదగ్గ స్థాయిలో ఇస్రో అద్భుతమైన పనితీరును కనబరుస్తుంద న్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాగభూషణరెడ్డి వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

యువతను దగా చేసిన చంద్రబాబు

- స్కిల్ పేరుతో ప్రజాధనం లూటీ
- నిగ్గుతేల్చిన దర్యాప్తు సంస్థలు
- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



పెనమలూరు: రాష్ట్ర యువతను చంద్రబాబునాయుడు దగా చేశాడని, స్కిల్ డెవలప్‌మెంట్ నిధులు లూటీ చేసి తీరని అన్యాయం చేశారని, ఆయన అరెస్టులో ఎటువంటి కక్ష సాధింపులేదని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి చెప్పారు. కృష్ణా జిల్లా కానూరులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల వేళ జాబు కావాలంటే బాబు రావాలనే నినాదంతో నిరుద్యోగ యువతను చంద్రబాబు ఆకట్టుకున్నాడన్నారు. హైదరాబాద్‌లో ఐటీ తానే తీసుకు వచ్చానని, తనకు రాజకీయ అనుభవం ఉందని చంద్రబాబు చెప్పిన మాటలను రాష్ట్ర యువత నమ్మి మోసపోయారని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.3,330 కోట్లు వెచ్చిస్తున్నామని నమ్మించారని గుర్తు చేశారు. ప్రైవేటు కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పి ప్రభుత్వ వాటా రూ.330 కోట్లను నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీలకు మళ్లించి చంద్రబాబు అండ్‌కో ప్రజాధనం స్వాహా చేశారని ఆరోపించారు. ఏ కారణం లేకుండా ప్రైవేటు కంపెనీ రూ.3,000 కోట్ల నిధులు ప్రభుత్వానికి ఎందుకు ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో పాటు, సీఐడీ విచారించి నిధుల కుంభకోణం వెలుగులోకి తీసుకు వచ్చాయని వెల్లడించారు.

చంద్రబాబుపై కక్ష సాధింపు లేదు..

స్కిల్ కుంభకోణంలో చంద్రబాబునాయుడి అరెస్టులో కక్షసాధింపు లేదని పార్థసారథి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే ఈ కేసులో దర్యాప్తు సంస్థలు పలువురు వ్యక్తులను అరెస్టు చేశాయన్నారు. చాలా అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు కేబినేట్ ఆమోదం లేకుండా నిధులు ఎలా డ్రా చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి అరెస్టు వ్యవహారాన్ని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగించేలా టీడీపీ నేతలు వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కేసులో తుది తీర్పు కోర్టులు ఇస్తాయని అన్నారు. ప్రజలు స్కిల్ అవినీతి కుంభకోణం పై వాస్తవాలు పరిశీలించాలని ఆయన కోరారు.

జిల్లా జడ్జిని కలిసిన బార్ ప్రతినిధులు



జిల్లా జడ్జి అరుణసారికకు సీల్డ్ కవరు అందజేస్తున్న బార్‌అసోసియేషన్ ప్రతినిధులు

ఉయ్యూరు: జిల్లా జడ్జి అరుణసారికను ఉయ్యూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం కలిశారు. కోర్టు నూతన భవన ఏర్పాటు, ఆవశ్యకతకు సంబంధించిన వివిధ అంశాలతో కూడిన సీల్డ్ కవరును అందించారు. సంఘ అధ్యక్షుడు కాగిత గోపీచంద్ మాట్లాడుతూ ఉయ్యూరు కోర్టు 2013లో ఏర్పడిందన్నారు. నాటి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో కోర్టు వచ్చిందన్నారు. అద్దె భవనంలో కొనసాగడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. భవన నిర్మాణానికి స్థలం సమస్యగా ఏర్పడటంతో ఉయ్యూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిందన్నారు. కోర్టు నూతన భవన అవసరం, మార్కెట్‌యార్డులో స్థల సేకరణ, పలు సమస్యలతోకూడిన ఉయ్యూరు న్యాయమూర్తి శ్రీహరి ఇచ్చిన సీల్డ్ కవరును జిల్లా జడ్జికి అందజేశామన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పల్లి అశోక్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

పశువుల వద్దకే వైద్య సేవలు



కంకిపాడు మార్కెట్‌యార్డులో కరపత్రాలను ప్రదర్శిస్తున్న సంచార వైద్యశాల సిబ్బంది



సంచార వైద్యశాలలో ఉన్న వసతులను చూపుతున్న సిబ్బంది

- అందుబాటులోకి సంచార పశువైద్యం
- కంకిపాడు, ఉయ్యూరుకేంద్రంగా సంచార పశువైద్య వాహనాలు

కంకిపాడు: మూగ జీవాలు ఉండే ఇళ్ల చెంతకే పశు వైద్య సాయం అందుతోంది. పశువుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. పశుపోషకులు, జీవాల పోషకులకు చేయూతనందించి భరోసా ఇస్తోంది. పశు, రోగాల బారిన పడ్డ జీవాలు, పశువు ఉండే ఇంటి వద్దకే వెళ్లి వైద్య సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా ఏర్పాటుచేసిన సంచార వైద్యశాల వాహనాలు పెనమలూరు నియోజకవర్గంలో అందుబాటులోకి వచ్చాయి.

కంకిపాడు, ఉయ్యూరు కేంద్రంగా..

వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ, జీవాల పోషణే ప్రధానమైనవి. నియోజకవర్గంలోని పెనమలూరు మండలంలో పశువులు 9,102, జీవాలు 2,206 ఉన్నాయి. కంకిపాడు మండలం పశువులు 10,431, జీవాలు 8,181 ఉన్నాయి. ఉయ్యూరు మండలంలో పశువులు 10,320, జీవాలు 3,321 ఉన్నాయి. పశుపోషకులు, జీవాల పోషకులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం సంచార వైద్యసేవను అందుబాటులోకి తెచ్చింది. నియోజకవర్గంలోని కంకిపాడు, ఉయ్యూరు కేంద్రంగా రెండు వాహనాలను అందుబాటులో ఉంచారు. పశువులు, జీవాల ఆరోగ్య సమస్యలను ఆసుపత్రి వరకూ తీసుకెళ్లలేని పరిస్థితుల్లో సంచార వైద్యశాల సేవలను వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనికోసం 1962 హెల్ప్‌లైన్ నంబరును అందుబాటులో ఉంచింది. కదల్లేని స్థితిలో ఇళ్ల వద్ద ఉన్న పశువులు, జీవాలకు ఆరోగ్య సాయం.. సంచార వైద్యసేవ వాహనం ద్వారా అందుబాటులోకి వచ్చింది. ఒక్కో వాహనంలో ఒక పశువైద్య నిపుణులు, ఒక పారా విట్, పైలెట్ అందుబాటులో ఉంటారు. తమకు కాల్ సెంటరు నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ఆధారంగా పశుపోషకులు, జీవాల పోషకుల చిరునామాకు చేరుకుని వైద్యం అందిస్తున్నారు. వాహనంలో పశువును ఎక్కించుకుని అత్యవసర వైద్యం కోసం గన్నవరం ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లడానికి వసతి కూడా ఉంది. ప్రాథమిక వైద్యానికి అవసరమైన మందులు, వైద్య సమయంలో విద్యుత్ ఆటంకం ఏర్పడితే జనరేటర్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది.

గత నెల 24 నుంచి వైద్య సేవ

సంచార వైద్యసేవ వాహనాలు గత నెల 24వ తేదీ నుంచి నియోజకవర్గంలో అందుబాటులోకి వచ్చాయి. రోజూ 5 నుంచి 7 పశువులు, జీవాలకు సంచార వైద్యసేవ ద్వారా వైద్యం అందుతోంది. దీంతో పశు, జీవాల పోషకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ సంచార వైద్యసేవను వినియోగించుకోవడానికి వాహన సిబ్బంది ఊరూరా పర్యటించి కరపత్రాలు పంచుతున్నారు. వైద్య సేవలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిప్పయితే నిర్దోషిత్వం నిరూపించుకోవాలి

చంద్రబాబు అరెస్టు సక్రమమే



స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం సక్రమమే. ఇప్పటి వరకు పలు కేసుల్లో స్టేలు తెచ్చుకొని కాలం గడుపుతున్న చంద్రబాబు ప్రజలకిప్పుడు ఏం సమాధానం చెబుతారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో బలమైన ఆధారాలు ఉన్నందునే ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు.

–యర్కారెడ్డి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ

దొంగ దొరికాడు



దొరికితే దొంగ...దొరకకపోతే దొర అన్నట్టుగా గతంలో ఎన్నో కేసుల్లో స్టేలు తెచ్చుకుని దొరలా బయట తిరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేసులో దొరికిపోయాడు. ఆయన నిజస్వరూపం ఈ కేసు ద్వారా బట్టబయలైంది. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం ఏర్పడిన ఈ కేసులో ఆయన్ను అరెస్టు చేయడం ఏమాత్రం తప్పుకాదు.

–నల్లమోతు చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ కన్వీనర్, అంబాపురం

ఆధారాలతో సహా గుర్తించారు



సుమారు రూ.370 కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్‌లో స్కాం జరిగినట్లు ఆధారాలతో సహా అధికారులు గుర్తించారు. వందల కోట్ల అవినీతికి పాల్పడితే అరెస్టు చేయకుండా ఏం చేస్తారు. పక్కా ఆధారాలు సేకరించిన తర్వాతే అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు అమాయకుడైతే తన నిజాయతీ నిరూపించుకోవాలే తప్ప ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదు.

– కాకర్లమూడి సువర్ణరాజు, జెడ్పీటీసీ

విజయవాడరూరల్/గన్నవరంరూరల్/రామవరప్పాడు/కంకిపాడు: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం సక్రమమేనని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ స్కామ్‌లో బలమైన ఆధారాలు ఉన్నందునే ఏపీ సీఐడీ అధికారులు ఆయన్ను అరెస్టు చేశారన్నారు. ఇప్పటికే ఎన్నో అవినీతి కేసుల్లో స్టేలు తెచ్చుకున్న చంద్రబాబు ఈ కేసులో అడ్డంగా బుక్కయ్యాడని, ఇన్నాళ్లు తాను నిప్పు అని చెప్పుకుంటున్న చంద్రబాబు నిజంగా నిప్పయితే ఈ కేసులో నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు.

చట్టం ముందు అందరూ సమానమే



ప్రజాధనం లూటీ చేసిన చంద్రబాబు అరెస్టు సక్రమమే. టీడీపీ నేతలు, ప్రతిపక్షాలు చంద్రబాబుకు కొమ్ము కాస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమే. తప్పు చేశాడు. ప్రజా సమస్యలపై ప్రశ్నించని దత్తపుత్రుడు చంద్రబాబు అరెస్టును ఖండించటం సిగ్గుచేటు.

– బాకీ కోటేశ్వరరావు (బాబు), జెడ్పీటీసీ సభ్యుడు, కంకిపాడు

షెల్ కంపెనీల సృష్టికర్త బాబే



షెల్ కంపెనీల సృష్టికర్త చంద్రబాబే. డొల్ల కంపెనీల పేరుతో డబ్బంతా దోచేశాడు. పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్టు చేశారు. రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. విచారణ పూర్తిగా పారదర్శకంగా జరిగాకే అరెస్టు చేశారు. చంద్రబాబు జీవితంలో ఇది చాలా చిన్న స్కామ్. పూర్తి విచారణ చేస్తే ఎన్నో అక్రమాలు వెలుగుచూస్తాయి.

– మాదు వసంతరావు, ఏఎంసీ వైస్ చైర్మన్, కంకిపాడు

ఎన్టీఆర్ ఆత్మకు శాంతి



చంద్రబాబు అరెస్టుతో ఎన్టీఆర్ ఆత్మకు శాంతి చేకూరినట్లయ్యింది. ఆర్థిక నేరానికి పాల్పడి బుకాయించటం సరికాదు. మహానుభావుడు ఎన్టీఆర్‌ను ఇబ్బందులకు గురిచేసినప్పుడు చంద్రబాబుకు బాధ అంటే ఏమిటో గుర్తుకు రాలేదా?. స్కామ్‌కు సంబంధించి అన్ని ఆధారాలు ఉండబట్టే సీఐడీ అధికారులు అరెస్టు చేశారు.

–జంపాన శ్రీనివాసగౌడ్, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు

అడ్డంగా దొరికి బుకాయింపు



ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అడ్డంగా దొరికిపోయి కూడా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇంకా బుకాయిస్తున్నాడు. అసలు బండారం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. దర్యాప్తు సంస్థలు బలమైన ఆధారాలు ఉండటంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశాయి. రాజకీయ లబ్ధి కోసం టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. ఇతర కేసుల్లోనే బాబుపై విచారణ చేయాలి.

–నక్కా గాంధీ, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, హనుమాన్‌జంక్షన్

చంద్రబాబు అవినీతికి ఇదో నిదర్శనం



దేశ రాజకీయాల్లో అత్యంత అవినీతి పరుడు టీడీపీ అధినేత చంద్రబాబే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఇప్పటి వరకూ రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడు. గతంలో పలు కేసుల్లో స్టేలు తెచ్చుకున్న చంద్రబాబును ఈ కేసులో స్పష్టమైన ఆధారాలు ఉండటంతో సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

–అవిర్నేని శేషగిరిరావు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు, వేలేరు

ఈ-క్రాప్ నమోదులో వేగం పెంచాలి



పోరంకిలో ఈ క్రాప్ నమోదు పరిశీలిస్తున్న ఏడీఏ సునీల్

పెనమలూరు: ఈ-క్రాప్ నమోదు వేగవంతం చేయలని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం.సునీల్ చెప్పారు. పోరంకి పరిధిలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయడానికి సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రాప్ చేసుకుంటే ప్రభుత్వ పథకాలతో పాటు, పంటల బీమా అమలవుతుందని తెలిపారు. రైతులు గిట్టుబాటు ధరకు పంటలు విక్రయించుకోవడానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. మండల పరిధిలో ఇంకా 30 శాతం ఈ క్రాప్ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు స్మైలీ, రైతులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సీఐ మూర్తి



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందిస్తున్న సీఐ నవీన్ నరసింహమూర్తి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణమే ప్రథమచికిత్స అందించటంతో పాటుగా హుటాహుటిన తన వాహనంలో ఎక్కించుకుని ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు హనుమాన్‌జంక్షన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి. స్థానిక ప్రధాన కూడలిలో శనివారం బైక్‌పై వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. అదే సమయంలో అక్కడ ఉన్న సీఐ మూర్తి ఈ ప్రమాదాన్ని గుర్తించి వెంటనే స్పందించారు.

గాయాలపాలైన ద్విచక్ర వాహనదారుడు ఉప్పలపాటి ప్రసాద్‌కు ప్రథమ చికిత్స అందించి, పోలీస్ వాహనంలోనే ఆస్పత్రికి తరలించారు. నూజివీడు రోడ్డు మలుపులో జరిగిన మరో ప్రమాదంలో లారీ అదుపు తప్పి సైకిల్‌పై పేపర్లు వేసే బాయ్ ప్రేమ్ సాగర్‌ను ఢీకొట్టింది. దీంతో అతని కాలుకు తీవ్ర గాయం అయింది. హనుమాన్‌జంక్షన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పీఏసీఎస్ అధ్యక్షుడిగా చిమట ప్రమాణ స్వీకారం



పీఏసీఎస్ నూతన అధ్యక్షుడు చిమట శ్రీనివాసరావును సత్కరిస్తున్న నేతలు

గన్నవరం: గన్నవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా చిమట శ్రీనివాసరావు శనివారం బాధ్యతలను స్వీకరించారు. స్థానిక పాతగన్నవరంలోని పీఏసీఎస్ భవనంలో శనివారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం డైరెక్టర్‌గా జలసూత్రం నరసింహారావు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ గన్నవరం పీఏసీఎస్ చరిత్రలో తొలిసారి బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని అధ్యక్షుడిగా చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు దక్కుతుందన్నారు. రైతులకు సేవ చేసుకునే అదృష్టం కల్పించిన ఎమ్మెల్యే వంశీమోహన్‌కు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాసరనేని గోపాలరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, సర్పంచి నిడమర్తి సౌజన్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

15వరకూ 144 సెక్షన్ అమలు

కంకిపాడు: ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు 144 సెక్షన్ విధించారు. తహసీల్దార్ కార్యాలయ అధికారుల ఉత్తర్వులతో 144 సెక్షన్ శనివారం నుంచి అమలులో పెట్టారు. ఇవి ఈ నెల 15వ తేదీ వరకూ అమలులో ఉంటాయని ఎస్ఐ కె.సుధాకర్ తెలిపారు. ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మహిళలు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సెంటిని హాస్పిటల్స్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జి.పావని అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీసీ ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో సెంటిని హాస్పిటల్స్ సౌజన్యంతో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పావని మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవటం ద్వారా వాటికి దూరంగా ఉండవచ్చన్నారు. ప్రధానంగా మహిళలకు వివిధ కాలాలు, ఆయా వయస్సుల్లో వచ్చే సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయన్నారు. అయితే ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే మంచి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కళాశాల సిబ్బంది ఆరోగ్యాన్ని గమనంలో ఉంచుకొని తరచుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధానంగా శారీరక వ్యాయామంపై దృష్టి పెట్టాలన్నారు. వైద్యులు హరీష్, హాస్పిటల్ జీఎం జి.వెంకటరమణ పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై మురుగు

తాడిగడప మునిసిపాలిటీ పరిధిలో కానూరు డాల్ఫిన్ ఎస్టేట్ ఎదురుగా విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ చేసిన ప్పుడు రెండువైపులా డ్రెయిన్లు నిర్మించకపోవడంతో మురుగునీరు జాతీయ రహదారిపై నిలుస్తోంది. ఇప్పటికైనా ఎన్‌హెచ్ఏఐ, తాడిగడప మునిసిపాలిటీ అధికారులు స్పందించి మురుగు నిలవకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

–పెనమలూరు

800 మందికి వైద్య పరీక్షలు

ఆటోనగర్(విజయవాడతూర్పు): మెస్సీయ ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా క్యాంపునకు విశేష స్పందన లభించింది. విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గైనకాలజీ, పల్మనాలజీ, ఆర్థోపెడిక్, దంత, గ్యాస్ట్రో, కార్డియాలజీ, ఈఎన్‌టీతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యుల ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. 800 మంది వైద్య శిబిరంలో పాల్గొన్నారు. సుమారు రూ.1.50 లక్షల విలువైన మందులను పంపిణీ చేసినట్టు పాస్టర్ సజ్జా రత్నకుమార్ తెలిపారు.

300 మందికి అన్నదానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో శనివారం 300 మందికి అన్నదానం చేశారు. మందిర వ్యవస్థాపకులు తీరత మోహనరావు మాట్లాడుతూ శ్రావణ మాసంలోని అన్ని శనివారాలు అన్నప్రసాద వితరణ చేశామన్నారు.